విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,



# అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
బుధవారం 20 - 11 - 2024


## రాప్తాడు తాగు , సాగునీటి కష్టాలపై రైతుల ఆవేదనను అసెంబ్లీలో ప్రస్తావించిన పరిటాల సునీత

- పేరూరు ప్రాజెక్టుకు నీరు అందించే పనులుపై శాసనసభలో ప్రస్తావించిన పరిటాల సునీత.
- రైతుల పక్షాన శాసనసభలో సాగునీటిపై గళం వినిపించిన ఎమ్మెల్యే
- నాడు భూములు ఇచ్చిన రైతులకు నేటి ధరల ప్రకారం పరిహారం ఇవ్వాలి
- పీఏబీఆర్ కుడికాలువ ద్వారా 53 చెరువులకు నీరు అందించాలి.




రాప్తాడు, నవంబర్ 19 (అనంత ప్రభ)

గత ఐదేళ్లుగా రాప్తాడు నియోజకవర్గంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే పరిటాల సునీత అసెంబ్లీ దృష్టికి తీసుకొచ్చారు. మంగళవారం ఆమె అసెంబ్లీలో పేరూరు ప్రాజెక్టుతో పాటు పీఏబీఆర్ పరిధిలోని రైతులు పడుతున్న ఇబ్బందులకు పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. పెన్నా నదిపై సుమారు 66 ఏళ్ల క్రితం పేరూరు ప్రాజెక్టు నిర్మించారని.. ఆ రోజుల్లోనే 1.08 టీఎంసీల కెపాసిటీతో, ఒకకోటి 69 లక్షల రూపాయలు వెచ్చించి రిజర్వాయర్ నిర్మించారని గుర్తు చేశారు. అయితే రిజర్వాయర్ నిర్మించి 66 ఏళ్ళు పూర్తయినా ఇప్పటివరకు కనీసం 16 సార్లు కూడా పూర్తిస్థాయిలో నీరు రాలేదన్నారు. 2012 సంవత్సరంలో అప్పటి ప్రతిపక్ష నేత హెూదాలో చంద్రబాబు పాదయాత్ర చేస్తున్న సమయంలో పేరూరు ప్రాజెక్టుకు హంద్రీనీవా జలాలు ఇస్తానని హామీ ఇచ్చారన్నారు. 2012లో ఇచ్చిన హామీ ప్రకారం 804 కోట్ల రూపాయలతో హంద్రీనీవా నుంచి పేరూరు ప్రాజెక్టుకు నీరు అందించే విధంగా చర్యలు చేపట్టారన్నారు. ఇందుకోసం 54 కిలోమీటర్ల మేర కాలువ నాలుగు లిఫ్ట్ ఇరిగేషన్లు, సోమరవాండ్లపల్లి, పుట్ట కనుమ రిజర్వాయర్లు నిర్మించాలని ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. ఇందుకోసం 2000 ఎకరాలు భూమి కూడా సేకరించేందుకు చర్యలు చేపట్టారన్నారు. రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వెయ్యి ఎకరాలు ఇచ్చారన్నారు. అయితే ఇందులో కేవలం 95 ఎకరాలకు మాత్రం కేవలం ఐదు కోట్ల రూపాయలు మాత్రమే చెల్లించారన్నారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల ప్రతిపాదించిన ప్రాజెక్టులు నిర్మించకుండా కొత్త డిజైన్లు తీసుకొచ్చారన్నారు. కనీసం ఒక్క ఎకరా కూడా భూమి సేకరించలేదని విమర్శలు చేశారు. భూములు ఇచ్చిన రైతులు ఐదేళ్లపాటు పంటను కోల్పోయారన్నారు. వర్షం వల్ల ప్రాజెక్టుకు నీరు చేరితే దిగువ ప్రాంతాలకు విడుదల చేసేందుకు గేట్లను ఎత్తే క్రమంలో మూడు గేట్లు విరిగిపోయాయని దానివలన నీరంతా ఏరు పాలైందన్నారు. నేటికీ ఇక్కడ భూములు ఇచ్చిన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేరూరు ప్రాజెక్టుకు నీరు వస్తుందన్న ఆశలతో ఎదురు చూస్తున్నారని అన్నారు. అందుకే ప్రస్తుత ధర ప్రకారం భూములు ఇచ్చిన రైతులందరికీ నేటి ధరల ప్రకారం పరిహారం ఇవ్వాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మరోవైపు పీఏబీఆర్ కుడికాలువ ద్వారా అనంతపురం జిల్లా చెరువులు, శ్రీ సత్యసాయి జిల్లాలో చెరువులు మొత్తం ఉమ్మడి జిల్లాలో 53 చెరువులకు నీరు అందించాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఇందుకోసం ఐదు నుంచి ఏడు టీఎంసీల నీరు అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ఈ ప్రాంత రైతులను దృష్టిలో ఉంచుకొని 5 నుంచి 7 టీఎంసీలు నీటిని పీఏబీఆర్ కుడికాలువకు విడుదల చేయాలని పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు.

## సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోకుండా అప్రమత్తంగా ఉండండి




అనంతపురం, నవంబర్ 19 (అనంత ప్రభ)

ప్రస్తుత పరిస్థితుల్లో పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో సెల్ ఫోన్ వినియోగించే ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరాల పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అక్షరాస్యులు, నిరక్షరాస్యులు, ఉద్యోగులు, ఉన్నత హెూదాలలో ఉన్న వారు సైతం సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుతున్నారన్నారు. కొరియర్ పేరుతో మోసాలు, చైల్డ్ ఫోర్నోగ్రఫీ, డిజిటల్ అరెస్టు, ఓటీపీ మోసాలు, లోన్ యాప్, హనీ ట్రాప్, లాటరీల పేరుతో మోసాలు, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు మోసాలు, లక్షలు పెట్టుబడి పెడితే కోట్లు ఇస్తామని నమ్మబలకడం, వీడియోకాల్స్ చేసి స్క్రీన్ రికార్డు చేసి బ్లాక్ మెయిలింగ్... ఇలా ఎన్నో రకాల మోసాలకు సైబర్ నేరగాళ్లు ఒడిగడతారని అలాంటి వారి పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల గురించి యువత కుటుంబంలోని వారికి, ఇతరులకు అవగాహన కల్పించాలన్నారు. బ్యాంకు ఖాతాలకు స్ట్రాంగ్ పాస్ వర్డ్ లను సెట్ చేసుకోని సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే సంఘటన జరిగిన వెంటనే బాధితులు 1930 నెంబర్ కి డయల్ చేసి సమాచారం అందించడం లేదా నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలన్నారు.

గడచిన 24 గంటలలో హెల్మెట్/ సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా 482 కేసులు నమోదు చేశారు. రూ. 1,29,175/- లు ఫైన్స్ వేశారు

బహిరంగప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 70 కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహన చోదకులపై 13 కేసులు నమోదు చేశారు

ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు మరియు అర్ధరాత్రి వేళల్లో అనుమానాస్పందంగా సంచరిస్తున్న అపరిచితులు 103 మందిని తనిఖీలు చేసి ఒకరిని పోలీసు స్టేషన్లకు తరలించారు

రాత్రి వేళ ఏటిఎం కేంద్రాల వద్ద భద్రతా చర్యలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా 179 ఏటిఎం సెంటర్లను తనిఖీ చేశారు.

## పురాతన శివాలయం పునర్నిర్మాణానికి నిధులు ఇవ్వండి

- దేవాదాయ శాఖ మంత్రికి నాగసముద్రం గ్రామస్తుల విజ్ఞప్తి
- ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి మంత్రిని కలిసిన గ్రామస్తులు
- టిటిడి ద్వారా నిధులు కేటాయించాలని విజ్ఞప్తి
- సానుకూలంగా స్పందించిన దేవదాయ శాఖ మంత్రి



రాప్తాడు, నవంబర్ 19 (అనంత ప్రభ)

రాప్తాడు నియోజకవర్గం చెన్నేకొత్తపల్లి మండలం నాగసముద్రం గ్రామంలోని పురాతన శివాలయం పునర్నిర్మాణానికి నిధులు ఇవ్వాలని... దేవాదాయ శాఖ మంత్రిని గ్రామస్తులు కోరారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో అమరావతిలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సనీతను గ్రామస్తులు కలిశారు. శివాలయం పునర్నిర్మాణానికి సంబంధించిన అంశం గురించి దేవాదాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. దీంతో ఎమ్మెల్యే సునీత గ్రామస్తులతో కలసి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో 50 సెంట్లు స్థలంలో పురాతన శివాలయం ఉందని.. అయితే ఆలయం పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో పునర్నిర్మాణానికి కొందరు దాతలు ముందుకు వచ్చారన్నారు. అయితే తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా నిధులు వచ్చే విధంగా చూడాలని మంత్రికి గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే సునీతతో పాటు గ్రామస్తుల విజ్ఞప్తిపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సానుకూలంగా స్పందించారు. వెంటనే దేవాదాయ శాఖ ఇంజనీర్ల ద్వారా అంచనాలు వేయించి నిధులు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు...

## నల్ల బండల అధికలోడు అరికట్టండి ప్రజల ప్రాణాలను కాపాడండి

తాడిపత్రి, నవంబర్ 19 (అనంత ప్రభ)

ఈరోజు తాడిపత్రి పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ ) పార్టీ ఆధ్వర్యంలో నెహ్రూ పార్కు వద్ద సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ మాట్లాడుతూ

బండల గనుల నుండి అనేక డాక్టర్లు అధికలోడుతో తాడిపత్రి మీదుగా వివిధ ప్రాంతాలకు వెళుతున్నాయని అధిక లోడుతో వస్తున్న ట్రాక్టర్లు డ్రైవింగ్ బ్యాలెన్స్ తప్పడంతో అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని వాపోయారు గనుల నుండి నల్ల బండల ట్రాక్టర్లు అధికలోడు తో వస్తున్న ఆర్టీవో అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వహిస్తున్నారని అధిక లోడు కారణంగా అనేకమంది ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని తక్షణం అధికలోడు అరికట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని లేనియెడల పెద్ద ఎత్తున పోరాటాలు



కొనసాగిస్తామని తెలియజేస్తూ ఇట్లు భారత కమిటీ (సిపిఐ) ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు

వృత్తిదారుల సంఘం నియోజకవర్గ కార్యదర్శి సాలవేముల సూరి సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి శ్రీరాములు ఏఐటీయూసీ నాయకులు ఉమా గౌడ్ రమణ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపడతాం..సీఐ కౌలుట్లయ్య

శింగనమల, నవంబర్ 19 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు శింగనమల,గార్లదిన్నె,నార్పల పోలీసు అధికారులు, సిబ్బంది మట్కా, పేకాట, తదితర అసాంఘిక కార్యకలాపాలపై గట్టి నిఘా వుంచినట్లు శింగనమల సీఐ కౌలుట్లయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ కౌలుట్లయ్య మాట్లాడుతూ పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజల బతుకులను ఛిద్రం చేస్తున్న మట్కా, పేకాటాలపై ఉక్కుపాదం మోపుతామని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో ధూమపానం, మద్యపానం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు తప్పవని హెచ్చరించారు. గ్రామాలలో పోలీసు అధికారుల ద్వారా కొత్త చట్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించామని తెలిపారు. శింగనమల గ్రామంలోని పశు



వుల యజమానులు వారి పశువులను విచ్చలవిడిగా రోడ్ల మీదకు వదలరాదని వాటి వలన ట్రాఫిక్ కు అంతరాయం కలిగిన ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. పశువుల యజమానులు వారి పశువులను రోడ్లపైకి రాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని తెలియజేశారు

## అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో జాతీయ సహకార వారోత్సవాలలో భాగంగా రక్తదాన కార్యక్రమం





అనంతపురం, నవంబర్ 19 (అనంత ప్రభ)

అనంతపురం స్థానిక సుభాష్ రోడ్ నందు గల అర్బన్ బ్యాంక్ ప్రధాన కార్యాలయం నందు 71వ జాతీయ సహకార వారోత్సవాల్లో భాగంగా ఆరో రోజైన నేడు చైర్మన్ జె ఎల్ మురళీధర్ గారి అధ్యక్షతన ఏర్పాటు చేయడమైనది వ్యవస్థలో మహిళలు మరియు యువత పాత్ర అనే అంశంపై జిల్లా సహకార అధికారిని ఈ అరుణ కుమారి గారు మాట్లాడుతూ భారతదేశంలో సహ కార వ్యవస్థ స్వతంత్రానికి పూర్వమే ఏర్పాటు జరిగిందని మన భారత మొట్టమొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ పంచ వర్ష ప్రణాళికల ద్వారా సహకార వ్యవస్థను బలోపేతం చేయడానికి నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని ఆయన జయంతి అయిన నవంబర్ 14 నుండి వారం రోజులపాటు సహకార వారొచ్చవ ఉత్సవాలను చేయడం ఆయనవారిదిగా జరుగుతుందని అందులో భాగంగా 71 వ సహకార వేడుకల్లో ప్రాతినిధ్యం వహించడం చాలా శుభ పరిణామం అని ప్రారంభోత్సవం రోజు జెండా ఆవిష్కరణ క్రీడా స్ఫూర్తిని నింపాలని క్రికెట్ పోటీలు మరియు రక్తదాన కార్యక్రమాలు ఈరోజు పెద్ద ఎత్తున మహిళలతో ముఖాముఖి ఏర్పాటు చేసి సహకార వ్యవస్థ పై ఆర్థిక పురోగతిపై అర్బన్ బ్యాంక్ చేసిన కార్యక్రమాలు చైర్మన్ గారిని ప్రత్యేకంగా ఆమె అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ జే ఎల్.మురళిదర్ గారు మాట్లాడుతూ సహ కార వారోత్సవాలను అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించడానికి మేము మా పాలకవర్గం బ్యాంక్ సిబ్బంది ఎల్లవేళలా సహకరిస్తామని భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తామని త్వరలోనే రాష్ట్రస్థాయి సహకార సభను మంత్రి అచ్చం నాయుడు గారి ఆధ్వర్యంలో చేస్తామని ఆయన తెలిపాడు. ఈ కార్యక్రమంలో భాగంగా క్రికెట్ పోటీల్లో బహుమతులు దానం చేసిన వారికి సర్టిఫికెట్లు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ బి శ్రీనివాసులు గారు,సహకార విద్యాశాఖ అధికారి ఎంబి మురళీధర్, బ్యాంక్ సీఈఓ ఏం విజయభాస్కర్ బ్యాంక్ వైస్ చైర్మన్ జే వెంకటాద్రి పాలకవర్గ సభ్యులు రమణయ్య కృష్ణ కుమార్ ఆర్ భాస్కర్ చింతా భాస్కర్ బ్యాంక్ మేనేజర్లు సిబ్బంది బ్యాంక్ వాటాదారులు ఖాతాదారులు పాల్గొనడం జరిగింది

## ఎస్సీ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఉండవల్లి శ్రీదేవి గారిని కలిసిన టిడిపి నాయకులు

అనంతపురం, నవంబర్ 19 (అనంత ప్రభ)

అనంతపురం ఈరోజు దళిత నాయకుల ఆధ్వర్యంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఉండవల్లి శ్రీదేవి గారిని కలిసిన టిడిపి నాయకులు అనంతపురానికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా తగు న్యాయం చేయాలని చైర్మన్ గారిని కోరడం జరిగినది గత ప్రభుత్వంలో న్యాయం చేయలేకపోయారు కూటమి ప్రభుత్వంలో నయం చేస్తారని అనంతపురంలోనే ఎస్సీ కార్పొరేషన్ లో మౌలిక వసతులు కల్పించాలని కార్పొరేషన్ ఆవరణంలోని పరిశుభ్రంగా ఉంచాలని చైర్మన్ గారిని కోడం జరిగినది. ఈ కార్యక్రమంలో పూలకుంట రమేష్ చింతమని



కుమార్ పూలకుంట గోవిందు సాయి వెంకట్ రాముడు తదితరులు పాల్గొన్నారు

AP 4PG 20 11 2024 WEDNESDAY qxp_Layout 1 19-11-2024 09:15 PM Page 2



## 21 వార్డ్ అంబేద్కర్ నగర్ లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమం



అనంతపురం, నవంబర్ 19 (అనంత ప్రభ)
సీఎం చంద్రబాబు గారి ఆదేశాలు యమ్. యల్. ఏ దగ్గుపాటి ప్రసాద్ యమ్. పి అంబికా లక్ష్మి నారాయణ గారు జిల్లా అధ్యక్షులు వేంకట శివుడు గారు సూచనలు మేరకు 21 వార్డ్ అంబేద్కర్ నగర్ లో చేరుకుతోట పవన్ కుమార్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వలు చేయడం జరిగింది.చేరుకుతోట నాగరాజు చంద్ర విజయ్ పార్థ అనిఫ్ బాషా ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు

## పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించిన వ్యవసాయ అధికారిని సుచరిత



ఆత్మకూరు, నవంబర్ 19 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల స్థానిక మండల పరిధిలోని పంపనూరు, ముట్టల గ్రామాలలో మంగళవారం రోజున పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో భాగంగా వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న రబి 2024 పంటలకు బీమా గురించి రైతులకు తెలియజేయడం జరిగింది.మరియు విజయ్ కుమార్ , ఏవో నేల పరిరక్షణ ఆర్ఏడి వర్షాధార ప్రాంతాల అభివృద్ధి స్కీం ద్వారా ఎఫ్ బి ఓ రైతు ఉత్పాదక సంఘం కు అమలవుతున్న స్కీముల గురించి రైతులకు శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని జి. సుచరిత, హార్టికల్చర్ హెచ్ ఈ ఓ శ్రీనివాసులు,ఇన్సూరెన్స్ ఎఫ్ సి ఓ కృష్ణమూర్తి, ఆర్.ఎస్.కె సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు లో ఎరువుల దుకాణాలను తనిఖీ



ఆత్మకూరు, నవంబర్ 19 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలంలో అంతర్గత తనిఖీ లో భాగంగా ఏ డి ఏ లక్ష్మా నాయక్, ఏ డి ఏ రాయదుర్గం మండల వ్యవసాయ అధికారిని జి. సుచరిత, ఆత్మకూరు పలు ఎరువులు మరియు పురుగు మందుల దుకాణాలను మంగళవారం రోజున తనిఖీ చేశారు.ఇందులో భాగంగా స్థానికంగా సుబ్రహ్మణ్యేశ్వర ఫర్టిలైజర్స్ 57700/-, మరియు పుడమి అగ్రి మార్ట్ 47250/- విలువ గల ఎరువులను అనుమతులు లేకుండా అమ్ముతున్నందున ('%ూ%' ఫారం లేనందున అమ్మకం నిలుపుదల ఇవ్వడం జరిగింది.ఎరువులు, పురుగు మందుల దుకాణదారులు రికార్డ్ సక్రమంగా నిర్వహించాలని చేయాలని రైతులకు బిల్లులు ఇవ్వాలి అని పలు సూచనలు చేశారు.

## శకుంతలమ్మ మరణనికి ప్రగాఢ సంతాపం తెలియజేసిన సిపిఐ ఎన్. రామకృష్ణ



ఆత్మకూరు, నవంబర్ 19 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా మహిళా సమాఖ్య నాయకురాలు శకుంతలమ్మ మరణం పట్ల సిపిఐ ఎన్. రామకృష్ణ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ, మహిళా సమాఖ్య నాయకురాలుగా శకుంతలమ్మ అలుపెరుగని పోరాటాలు చేశారు. నమ్మిన సిద్ధాంతం కోసం తుదికంట నిలిచిన శకుంతలమ్మ సేవలు నేటి తరానికి స్పూర్తిదాయకం. ఆమె పార్థవదేహాన్ని మెడికల్ కాలేజీకి ఇవ్వాలని కుటుంబ సభ్యులు నిర్ణయించడం అభినందనీయం. బతికున్నంతకాలం సమాజ సేవ కోసం కృషి చేసిన శకుంతలమ్మ మరణానంతరం కూడా సమాజానికి ఉపయోగపడటం ఆదర్శనీయం. శకుంతలమ్మ మరణం పట్ల సిపిఐ ఆత్మకూరు మండల సమితి కౌలు రైతు సంఘంతరఫున ప్రగాఢ సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

## అనారోగ్యంతో ఉన్న నేసే శ్రీనివాసులను పరామర్శించిన కుల సంఘం మండల నాయకులు



కూడేరు, నవంబర్ 19 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని కూడేరు గ్రామం యందు,నేసేకులస్తుడు నేసే శ్రీనివాసులు టైలరింగ్ వృత్తితో జీవనం సాగించేవారు, ఆయనకు ఉన్నపలంగా అనారోగ్యముతో పక్షవాతం రావడంతో ఆయన కష్టసుఖాల గురించి నేసే మండల కుల సంఘం నాయకులు శ్రీనివాసులు స్వగృహమునకు సోమవారం రాత్రివెళ్లిపరామర్శించారు, ఆయన ఆరోగ్యంపై వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొని ఆయన కుటుంబానికి,పదివేల రూపాయలు నగదు అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనివాసులకు పక్షవాతం రావడం చాలా దురదృష్టకరమని, అతి చిన్న వయసులోనే అనారోగ్యానికి గురి కావడం తో ఆ కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో నేసేకుల సంఘం మండల ప్రెసిడెంట్ నేసే శివప్రసాద్, నేసే వెంకటేశులు,నేసే నారాయణప్ప, నేసే చంద్రశేఖర్,నేసే ఏరి స్వామి, నేసే లక్ష్మీదేవి, తదితరులుపాల్గొన్నారు.

# ఎంఈఓ కార్యాలయం నందు పాఠశాల సముదాయ స్థాయి సమావేశం



కూడేరు, నవంబర్ 19 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని మంగళవారం రోజు
ప్రాథమిక మాధ్యమిక మరియు ఉన్నత పాఠశాలలో పనిచేయుచున్న ప్రభుత్వ ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి -1 మహమ్మద్ గౌస్ కూడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సముదాయ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశా న్ని కూడేరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ చైర్మన్ పర్యవేక్షణ చేశారు.ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి-1 మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో జ్ఞానం పెంపొందించుకోవడం ఎంతో ఆవశ్యకమైన పని అన్నారు. రాష్ట్ర స్థాయిలో సముదాయ సమావేశాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. ఉపాధ్యాయులు ప్రతినెల నిర్వహించే కాంప్లెక్స్ స్థాయి సమావేశాలలో తప్పకుండా హాజరై బోధనలో వారు అవలంబించవలసిన నూతన పద్ధతులు మరియు విధానాలు బోధనోపకరణాలను తప్పకుండా ప్రదర్శన చేసి వృత్తిపరమైన మెలకువలు నేర్చుకోవాలని అన్నారు. నూతన కార్యక్రమాలు అయిన టీచర్ నీడ్ అనాలసిస్ అనే కార్యక్రమం వలన ఉపాధ్యాయులకు అవసరమైన శిక్షణలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు వారికి ఏఏ విభాగాలలో శిక్షణ అవసరమో టీ యన్ ఏ ద్వారా తెలపవచ్చు అని అన్నారు.మరొక అతిథిగా విచ్చేసినమండల విద్యాశాఖ అధికారి-2 శ్రీ సాయి కృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధన వృత్తి చేపట్టకముందు వృత్తిపరమైన శిక్షణ తీసుకుంటారని ఆ తరువాత ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించిన అనంతరం నృత్యంతర శిక్షణలో భాగంగా ఈ కాంప్లెక్స్ స్థాయి సమావేశాలు జరుగుతాయని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు టీచర్ డైరీ మరియు లెసన్ ప్లాన్లు మెయింటైన్ చేయాలని అన్నారు ముఖ్యంగా ఎలిమెంటరీ స్థాయి బోధనలో రాయడం చదవడం మాట్లాడడం వంటి కార్యక్రమాలు ప్రతి విద్యార్థి తన ప్రాథమిక స్థాయి ముగిసే లోపల నేర్చుకోవాలని అన్నారు. రిసోర్స్ పర్సన్లు రాఘవేంద్ర, మల్లికార్జున, ఎస్ ఎస్ రావ్, రమణ ప్రసాద్, సిద్దన్న తదితరులు ఆయా కార్యక్రమాలలో విద్యార్థులకు ఎలా బోధించాలో మెలకువలు నేర్పించారు .కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి క్లస్టర్ రిసోర్స్ పర్సనల్ వెంకటరమణ ఆదిలక్ష్మి శివ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## అర్హులందరికీ ఇంటి స్థలాలు కేటాయించండి. సిపిఐ



కూడేరు, నవంబర్ 19 (అనంత ప్రభ)
కూడేరు మండల వ్యాప్తంగా అర్హులైన నిరు పేదలందరికి ఇంటిస్తలాలు ఇవ్వాలని. మంగళవారం తహసీల్దార్ కార్యాలయము నందు ఇన్చార్జ్ తహసీల్దార్ మహబూబ్ బాషా కు సీపీఐ పార్టీ అనుబంధ రైతుసంఘం నాయకులువినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అనేక గ్రామాలలో ఇళ్ల స్థలాలు ఇళ్ళు లేక అద్దె ఇండ్లలో నివాసం ఉంటున్నారని, అద్దె భవనాలలో అద్దె ఓనర్లు విపరీతమైన అద్దెలు 3000 నుండి 5 వేలు పై మాటే అని నిరుపేద కుటుంబాలు అద్దెలు కట్టలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, వ్యవసాయ కూలీలకు ఇంటిఅద్దె చెల్లించడానికితీవ్ర ఇబ్బందులు పడుతూ జీవనం కొనసాగిస్తున్నారుఅనిఅన్నారువెంటనే అర్హులను గుర్తించి ఇళ్ల స్థలాలఇళ్ళు నిర్మించాలని, నిరుపేద లతో కలిసిమండల తాసిల్దార్ మహబూబ్ బాషా కు సిపిఐ పార్టీ నాయకులు వినిపత్రం అందజేశారు,ఈ కార్యక్రమము లోఆనంత వెంకట రెడ్డి కాలని శాఖ కార్యదర్శిధనరాజ్,నాయకులు ముత్యాలన్న,పద్మావతి, యెర్రెమ్మ,అంజినప్ప తదితరులుపాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలు పరిష్కారంలో కురుబ భీమేష్. అందరి చేత శభాష్ మెచ్చుకోలు.

- విద్యార్థి సమస్యలపై రాజీలేని పోరాటాలు
- కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు నిర్వాహకుడు
- పట్టణ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఎదుగుదల.
- రక్తదానంలోనూ మిన్న



ఉరవకొండ, నవంబర్ 19 (అనంత ప్రభ)
శ్రీ వెంకట సాయి ప్రైవేట్ ఐటిఐ కళాశాలలో ఎలక్ట్రీషియన్ కోర్సులో మొదటి సంవత్సరం చదువుతున్న కురుబ భీమేష్ వామపక్ష భావజాలంతో విద్యార్థి సమస్యలపై అనేక ఉద్యమాలు కొనసాగించారు2021 సంవత్సరంలో ఆయన (ఆర్. ఎస్. యు) రెవల్యూషనరీ స్టూడెంట్ యూనియన్ ఉరవకొండ పట్టణ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విద్యార్థుల సమస్యలపై తక్షణం స్పందించే మనస్తత్వం భీమేష్ ది. ఆదిశగా ఆయన విద్యార్థి ఉద్యమాలకు శ్రీకారం చుట్టారు. వసతి గృహ సమస్యలు గురుకుల సమస్యలు సాధనలో ఆయన చూపిన చొరవ ఎంతో ప్రశంసనీయం. ఏడాది పాటు సమస్యల సాధనలో ఆయన చూపిన చొరవ పరిష్కార పరిష్కార చర్యలు జిల్లా నాయకత్వాన్ని ముద్దులను చేశాయి.ఈ నేపథ్యంలో ప్రకాశం జిల్లా లో జరిగిన ఆ పార్టీ రాష్ట్ర మహాసభల సందర్భంగా పట్టణ అధ్యక్షుని స్థాయి నుంచి ఏక బిగిన జిల్లా అధ్యక్షునిగా ఎంపిక చేశారు.2022-2024 వరకు ఎలాంటి అరమరికలు లేకుండా జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థి సమస్యలపై అలుపెరుగని పోరాటం చేశారు2024 ఫిబ్రవరి మాసం వరకు ఆర్ఎస్వైఎఫ్ జిల్లా కన్వీనర్ గా కొనసాగారు.

మే 20 24 ఆర్ ఎస్ యు విడనాడి స్టూడెంట్ యూత్ ఫెడరేషన్ లో చేరారు. ఆయన ఉద్యమ స్ఫూర్తిని చూసి ఆర్ఎస్ వై ఎఫ్ జిల్లా కో కన్వీనర్ గా ఎంపిక చేశారు

2024 నవంబర్ వరకు కొనసాగారు.ఆర్ఎస్వైఎఫ్ కమిటీలు రద్దు అయ్యాయి.ఈ క్రమంలో విద్యార్థి సంఘం కనుమరుగు కావడంతో ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం తగుదీగా స్పందించలేదు.

దీంతో ఆయన ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ అనే విద్యార్థి సంఘాన్ని ఆశ్రయించారు.ఆయన ఉద్యమ నేపథ్యాన్ని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఉరవకొండ నియోజకవర్గ కన్వీనర్ గా కురుబ భీమేష్ ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.

విద్యార్థి సమస్యలపై తక్షణం స్పందించే గుణం కలిగిన భీమేష్ హాస్టల్,గురుకుల,కార్పొరేట్ కళాశాలలు స్కూల్స్, ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాలు చేసి, తగనగుణంగా ఫలితాలు సాధించిన ఘనత ఆయనది. ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజన ఏర్పాటు కోసం తొలిసారిగా ఉద్యమ నిర్వాహకుడు అతనుఅని చెప్పటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.ఇటీవల జరిగినపోలీసు అమరవీరుల సంస్మరణ సభలో భాగంగా పెద్ద ఎత్తున విద్యార్థుల్లో ప్రేరణ రగులుకొల్పి రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. దీంతో పోలీసు ప్రశంసలుకురిపిస్తూ ప్రశంసా పత్రాన్ని సైతం పొందారు.

# యదేచ్ఛగా పంచాయతీ స్థలాలు కబ్జా



ఉరవకొండ, నవంబర్ 19 (అనంత ప్రభ)
గత కొంతకాలంగా ఉరవకొండ పంచాయతీలో ప్ర జోపయోగ స్థలాలు యదేచ్ఛగా అమ్మకాలు, కొనుగోలు సాగిస్తున్నారు. ఆ శాఖ అధికారులు మాత్రం మత్తులో జోగుతున్నారు.కొండలో సైతం కొంత భాగాన్ని ఆక్రమించుకొని ఈ యథేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నారు.

ఇది ఇలా ఉంటే గ్యాస్ గోడౌన్ సమీపంలో లక్షలాది రూపాయలు విలువ చేసే పంచాయతీ స్థలం ఉంది. దీనిపై కబ్జాదారులు కన్నేశారు. ప్రస్తుతానికి ఆ స్థలంలో ఓ గుజి రీ నిర్వాహకుడు కొంత భాగాన్ని కబ్జా చేసుకొని అందులో, షెడ్డు నిర్మించుకొని గుజరీ,వ్యాపారం సాగిస్తున్నారు. పంచాయతీ విలువైన స్థలాల కబ్జా విషయంలో పట్టణానికి చెందిన సమాచార హక్కు చట్టం జిల్లా కార్యదర్శి మీనుగ మధుబాబు లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. ఇప్పటికే కొందరి అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకున్న సంగతులు తెలిసిందే.

కబ్జా నిరోధక చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కాగా ఓ చేనేత నాయకుడు అనంతపురం బళ్ళారి హైవేలో ఆక్రమించుకొని రూ 50 లక్షల కు అమ్మకాలు జరిపారు. మరికొందరు పంచాయతీ స్థలాలను అప్పన్నంగా అమ్మకాలు జరిపిన విషయంలో ఉరవకొండ పోలీస్ స్టేషన్లో చీటింగ్ కేసు నమోదు అయింది. పంచాయతీ స్థలాలను,కొండలో కొంత భాగాన్ని కబ్జా చేసిన చర్యలు చేపట్టక పోవటం పట్ల పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

లక్షలాది రూపాయలు విలువచేసేపంచాయతీ స్థలంలోభారతీయ స్టేట్ బ్యాంక్ బ్యాంకుకు బాడుగకుర్చీ ఉద్యోగస్తులు లబ్ధి పొందుతున్న విషయాలు కొసమెరుపు. పబ్లిక్ స్థలాలు నోటిపై చేసి ఆస్తులు పరిరక్షించాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ మీద జిల్లా పంచాయతీ అధికారుల మీద ఉంది. ఆస్తుల పరిరక్షణ చైర్మన్గ జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తున్నారు. ఆస్తుల పరిరక్షణ పై యువ కలెక్టర్ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పంచాయతీ స్థల అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టి కబ్జా నిరోధించాలని ప్రజలు కోరుతున్నారు

## గుమ్మేపల్లిలో స్వచ్ఛత పరిశుభ్రత కార్యక్రమం



శింగనమల, నవంబర్ 19 (అనంత ప్రభ)
సింగనమల మండలం గుమ్మేపల్లి పంచాయతీ గుమ్మేపల్లి గ్రామంలో సర్పంచ్ దేగల లలితమ్మ జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం గ్రామంలో విష జ్వరాలు ప్రబలకుండా గ్రామంలో డ్రైనేజీ శుభ్రం చేయడం జరిగింది అలాగే బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయకుండా ఉండాలని ప్రజలకు తెలియజేయడం జరిగింది ప్రజలు ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని గ్రామ అభివృద్ధికి సహకరించాలని వారు తెలియజేశారు

## రహదారుల నిర్మాణం కొరకు పరిశీలన



శింగనమల, నవంబర్ 19 (అనంత ప్రభ)
మండల కేంద్రంలోని శ్రీ రంగరాయల చెరువు ఆయ కట్టు కింద ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు రహదారుల నిర్మాణం కొరకు మంగళవారం సింగనమల వి ఆర్ ఓ . తాతయ్య. గ్రామ సర్వేయర్. పవన్ గ్రామస్తుల ఆధ్వర్యంలో పరిశీలించారు. సింగనమల చిన్న కాలువ శివాలయం ఓని మార్గంలో టేక్కేవరకు. టేక్కే పంతం నుండి కింది వరకు. సీసీ రోడ్డు నిర్మాణానికి. చిన్న కాలవ. పెద్ద కాలువ. పుంజు కాలవ. శివపురం కాలవ. తూము నుండి కాలవపై ఆఖరి వరకు మట్టి రోడ్డు నిర్మాణం కొరకు పరిశీలన చేస్తున్న అధికారులు.

## ఘనంగా మొదటి మహిళా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి



ఉరవకొండ, నవంబర్ 19 (అనంత ప్రభ)
పట్టణంలోని గ్రంథాలయంలో మొదటి మహిళా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళా దినోత్సవం నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో విజయం సాధిస్తున్నారని రాజకీయంగా వ్యాపార పరంగా ఎన్నో ఉన్నత పదవులు సాధిస్తున్నారని బాగా చదువుకొని గ్రంథాలయాలు వినియోగించుకొని అభివృద్ధి పథంలో నడవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు విద్యార్థినీ విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మోపిడి జెడ్పి హై స్కూల్ లో పిసి పిఎన్ డి టి చట్టం మరియు బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం



అనంతపురం, నవంబర్ 19 (అనంత ప్రభ)
రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ ఎం డి షఫీ మరియు హెల్త్ సూపర్వైసర్ శేఖర్ మోపిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిసి పిఎన్ డి టి చట్టం గురించి మరియు బాల్య వివాహాల గురించి అవగాహన కల్పించారు. లింగనిర్ధారణ పరీక్షలు చేయించుకొని గర్భంలో ఉన్నది ఆడ శిశువు అని నిర్ధారించుకొని భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారని ఇది శిక్షార్హమైన నేరమని తెలిపారు. అలాగే బాల్యవివాహాల వలన కలిగే దుష్ప్రభావాల గురించి. కూడా అవగాహన కల్పించారు. బాల్య వివాహాల వలన చదువు పాడవుతుందని భవిష్యత్తు పాడవుతుందని శారీరకంగా మానసిక ఎదుగుదల లేకపోవడంతో అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని వివరించారు. నిర్ణయాధికారం లేకపోవడం ఇతరులపై ఆధార పడవలసి వస్తుందని అన్నారు. బాల్య వివాహాల వలన జనాభా పెరుగుదల ఎక్కువగా ఉంటుందని తెలియచేసారు. బాల్యవివాహాల నిరోధక చట్టం ప్రకారం బాల్యవివాహాలకు ప్రోత్సాహించిన ప్రతిఒక్కరు లక్ష రూపాయల జరిమాన రెండేళ్ల జైలు శిక్ష పడుతుందని తెలియ చేశారు. ఈ పరిణామాల నుండి బయటపడలంటే చదువు ఒక్కటే మార్గమని కావున చదువు పట్ల దృష్టి సారించాలని పెళ్లికి తొందర వద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అనూష హెడ్ మాస్టర్ వాలే నాయక్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

AP 4PG 20 11 2024 WEDNESDAY qxp_Layout 1 19-11-2024 09:15 PM Page 3











# నేరేడుపండు ప్రయోజనాలు



నేరేడు పండుని ఆంగ్లంలో ఆప్రికాట్ అంటారు. శీతల ప్రాంతాలలో ఎక్కువగా దొరుకుతుంది. ఆప్రికాట్ మరియు డ్రై ఆప్రికాట్ తినడం వలన అధిక మొత్తంలో మనం ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. మన ఆహారంలో భాగంగా డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం మన ఆరోగ్యానికి అత్యంత మంచిది, అలాంటి డ్రై ఫ్రూట్స్ లో ఒకటి అయినా ఆప్రికాట్ ని ప్రతి రోజు తీసుకోవడం ఇంకా మంచిది.

ఆప్రికాట్ లో అధిక మొత్తంలో పోషక విలువలు మినరల్స్ ఉంటాయి, ఆప్రికాట్స్ లో స్థూల పోషకాలు మరియు సూక్ష్మ పోషకాలు కూడా ఉంటాయి. అందువలన ప్రతి రోజు ఆప్రికాట్ తీసుకోవడం వలన చాలా రకాల రుగ్మతలను దూరం చేసుక్కోవచ్చు.

## రక్తం పెరగడానికి నేరేడుపండు ఎలా ఉపయోగపడుతుంది ?

డ్రై ఆప్రికాట్ రక్తం పెరగటానికి చక్కగా పనిచేస్తాయి, ప్రతి రోజు ఆప్రికాట్ తినడం వలన హిమోగ్లోబిన్ ఉత్పత్తి పెరుగుతుంది, దీనిలో ఉండే కాపర్ ఇరాన్ గా శోషించబడుతుంది. వీటిలో ఉండే సెల్యులోస్ లాంటి పిచూ పదార్థాలు ఉండటం వలన శరీరంలోని నీటి స్థాయిని సమృద్ధిగా ఉంచడానికి సహకరిస్తాయి.

ఆప్రికాట్స్ లోని స్థూల పోషకాలు

100 గ్రాముల ఆప్రికాట్స్ లో 260 గ్రాముల శక్తి ఉంటుంది, 0. 5 గ్రాముల fat ,60 గ్రాముల కార్బోహైడ్రేట్స్, పోటీన్స్ 3.5 గ్రాములు, 7.6 గ్రాముల ఫైబర్ ఉంటుంది.

## ఆప్రికాట్స్ లోని సూక్ష్మ పోషకాలు

బీటా కెరోటిన్ 2163 మైక్రో గ్రాములు, విటమిన్ కె 3.1 మైక్రో గ్రామ్స్ , విటమిన్ ఇ 4.3 మిల్లి గ్రామ్స్, నియాసిన్ బి విటమిన్స్ 2. 5 మిల్లి గ్రాములు, పొటాషియం 1160 మిల్లి గ్రాముల

ఆప్రికాట్ తో కంటి చూపు మెరుగుపడుతుంది

నేరేడు పండు లో విటమిన్ ఏ మరియు విటమిన్ సి లు అధికంగా ఉంటాయి, విటమిన్ ఏ వలన దృష్టి మందగించడం వంటి సమస్యను తగ్గించి, కంటి చూపు మెరుగుపరిచి కంటి చూపు సక్రమంగా ఉండటంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి.

## డ్రై నేరేడు పండు లో ఉండే విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది

ఆప్రికాట్స్ లో యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి, ఆప్రికాట్స్ లో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ మన శరీరంలో ఉండే విషపదార్థాలను బయటకు పంపించడానికి ఉపయోగపడుతాయి.

శరీరంలోని కాన్సర్ కారకాలు అయిన ఫ్రీ రాడికల్స్ ని నియంత్రించడానికి చక్కగా సహకరిస్తాయి.

## గుండె ఆరోగ్యంగా ఉండటానికి ఆప్రికాట్ మంచిది

ఆప్రికాట్ గుండె ఆరోగ్యంగా ఉండానికి చక్కగా ఉపయోగపడుతుంది అలాగే ఆప్రికాట్ లో ఉండే పొటాషియం వలన హార్ట్ బీట్ ని రెగ్యులేట్ చేయడానికి సహకరిస్తుంది. ఎముకలు వాటి పని తీరుని మెరుగుపరుస్తుంది.

ఆప్రికాట్ లో ఉండే కాటచిన్స్ మరియు క్లోరోజెన్స్ వలన 70% ఫ్రీ రాడికల్స్ తొలగిపోవడం తో పాటు టాక్షిన్స్ అన్ని వెళ్ళి పోవడం జరుగుతుంది. మన శరీరంలోని రసాయన ప్రక్రియలో జరిగే అక్షిడేటివ్ స్ట్రెస్ వలన మన కణజాలం లోని డిఎన్ఏ కి హాని జరిగే అవకాశం ఉంటుంది, ఆప్రికాట్ లో ఉండే విటమిన్ ఏ, ఇ మరియు కె లు మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచి మరియు డిఎన్ఏ ఆరోగ్యంగా ఉండటానికి సహకరిస్తాయి.

ఆప్రికాట్ లో ఉండే విటమిన్లు మరియు మినేరల్స్ వలన చర్మ అందంగా కాంతి వంతగా ఉండటానికి మారియు మొటిమలు దూరం చేయడంలో కూడా చక్కగా పనిచేస్తాయి.

**షుగర్ వ్యాదిని సైతం తగ్గించే అద్భుతమైన పండు నేరుడు పండు(ఆప్రికాట్)**

నేరేడు గింజలలో మధుమేహం వ్యాదిని తగ్గించడానికి ఉపయోగపడె ఔషద విలువలు ఉంటాయి. నేరేడు పండును క్రమంగా తీసుకోవడం వలన మరియు నేరేడు పండులోని గింజలను పొడి చేసి చూర్ణం లాగా తీసుకవడం వలన రక్తంలోని చెక్కర స్థాయి తగ్గిపోయి షుగర్ వ్యాది అదుపులో ఉంటుంది. షుగర్ వ్యాది ఉన్నవారిలో ఇన్సులిన్ సక్రమంగా విడుదల జరగదు ఈ నేరేడు గింజలు రోజు సక్రమంగా తీసుకోవడం వలన ఇన్సులిన్ ఉత్పత్తి సక్రమనగా జరుగుతుంది.

నేరేడు గింజల చూర్ణాన్ని ఒక మూడు గ్రాముల పాటు మూడు పూటలు తీసుకోవడం వలన ఇన్సులిన్ చక్కగా విడుదల అవడం మరియు విడుదల అయిన ఇన్సులిన్ చక్కగా ఉపయోగకరంగా ఉండటానికి సహకరిస్తుంది. మధుమేహ వ్యాది ఉన్నవారికి ఎక్కువగా దాహం వేస్తూ ఉంటుంది. దహార్తిని తగ్గించడానికి రోజు నేరేడు పండు తీసుకోవడం లేదా నేరేడు గింజల చూర్ణం తీసుకోవడం ఉత్తమం.

## పైల్స్ ని తగ్గించడానికి నెరుడుపండు

నేరేడు పండు తినడం వలన పైల్స్ తగ్గిపోవడానికి సహకరిస్తాయి నేరేడు పండుకు మాలినాలను దూరం చెసి జీర్ణ సంబందిత సమస్యలను దూరం చేసే గుణం వలన శరీరంలోని మాలినాలను దూరం చేసి ఎటువంటి వ్యర్థ పదార్థాలు లేకుండా పేగులను శుబ్రపరుస్తాయి మల బద్ధకం సమస్యను దూరం చేస్తాయి.

# ఆముదం నూనెతో ఆరోగ్య ప్రయోజనాలు

పూర్వ కాలంలో ఆముదం నూనెను ఎక్కువగా వాడేవారు, కావున మన ఇంట్లో పెద్దల జుట్టు దృడంగా బలంగా పొడువుగా ఉండేది.

ఆముదం నూనె జుట్టు పెరగడానికి చాలా చక్కగా పనిచేస్తుంది ఈ ఆముదం నూనె వారానికి మూడు సార్లు జుట్టుకి పెట్టుకోవడం వలన జుట్టు బాగా పెరిగి చుండ్రు లేకుండా ఉండటానికి ఉపయోగపడుతుంది.

ఆముదం నూనె జుట్టుకి ఎలా పెట్టుకోవలో తెలుసుకుందాం.

ఆముదం నూనె జుట్టుకి పెట్టుకునేటప్పుడు కొబ్బరి నూనె కూడా కలిపి తీసుకోవాలి. కొబ్బరి ఆయిల్ లో విటమిన్ ఎ మరియు విటమిన్ కె లు కూడా ఉంటాయి.

అయితే ఆముదం నూనె 1 స్పూన్ తీసుకుంటే కొబ్బరి నూనె 2 స్పూన్స్ తీసుకోవాలి ఆముదం నూనె జీగాటగా ఉండటం వలన కొబ్బరి నూనె కలపడం మంచిది.

కొబ్బరి నూనె కాకుండా వేరే ఏ ఇతర నూనె అయిన పెట్టుకోవచ్చు. ఆముదం నూనె మరియు కొబ్బరి నూనె (జుట్టుకి వాడే ఇతర నూనెలు) ఈ రెండు రకాల నూనెలను తీసుకొని బాగా కలిపి జుట్టుకు అంటే తలకు పెట్టాలి, జుట్టు మొదటి బాగానికి అందేలా నూనె పెట్టాలి.

జుట్టుకు నూనె పెట్టిన తరువాత ఐదు నుండి పది నిమిషాల పాటు మర్దన చేయాలి. ఇలా చేయడం వలన తల బాగంలో రక్త ప్రసరణ బాగా జరిగి జుట్టు పెరగడానికి చక్కగా సహాయపడుతుంది



**ఆముదం నూనె ఉపయోగాలు**

ఆముదం నూనె వాడితే చాలా సమస్యలుకు పరిష్కారం దొరుకుతుంది.

సాధారణంగా నులిపురుగు మరియు మలబద్ధకం నివారణ కోసం ఆముదం నూనె ఎక్కువగా వాడుతారు. అయితే నాలుగు స్పూన్స్ కొబ్బరి నూనె తీసుకొని 2 స్పూన్స్ ఆముదం నూనె కలిపి మెత్తని వస్త్రాన్ని అందులో ముంచి పొట్ట మీద రాత్రి అంతా అలాగే ఉంచాలి. ఇలా చేయడం వలన ఉదయం వరకు నులి పురుగులు చనిపోతాయి.

ఆముదం నూనె కీళ్ల నొప్పులు తగ్గడానికి మంచి ఔషదంలాగా పని చేస్తుంది. కీళ్ల నొప్పులు ఉన్న చోట ఆముదం నూనెతో మర్దన చేయాలి. ఆముదం నూనెలో ముంచిన వస్త్రాన్ని నొప్పి ఉన్న చోట ప్లాస్టిక్ కవర్ తో కట్టాలి ఇలా ఒక గంట సేపు ఉంచాలి, ఆ తరువాత ఆ ప్రదేశంలో వేడినీటితో లేదా వేడి వస్తువుని పెట్టి కొద్దిసేపు మర్దన చేయాలి.

ఆముదం నూనె ముఖానికి కూడా పెట్టవచ్చు, ఎండ వల్ల కమిలిపోయి నల్లగా అయిన చర్మం మళ్ళీ మామూలుగా అవ్వాలి అంటే ఆముదం నూనె పూతలాగా పూసి ఒక గంట తరువాత కడగాలి.

ఆముదం నూనె చర్మ సౌందర్యానికి అద్భుత ఔషదం అని చెప్పవచ్చు, ఆముదం నూనెను చర్మం పైన పూతలాగా పూయాలి ఇలా చేయడం వలన చర్మం బిగుతుగా అవ్వడమే కాకుండా ముడతలు కూడా తగ్గుతాయి. ఆముదం చర్మం అడుగున ఉండే కొల్లజెన్ ఉత్పత్తిని పెంచుతుంది.

# ఎండాకాలంలో వ్యాయామం చేస్తున్నారా? ఈ జాగ్రత్తలు పాటించండి



వర్కవుట్స్

కాలంతో సంబంధం లేకుండా క్రమం తప్పకుండా చేయాల్సిందే. చలికాలమైనా, ఎండాకాలమైనా శరీరానికి ఎప్పుడూ తగిన శ్రమ కల్పించినప్పుడే ఆరోగ్యంగా ఉంటాం. అయితే చాలా మంది చలికాలం రాగానే జిమ్‌లకు వెళ్లడం ప్రారంభిస్తారు, కండలు పెంచాలని వర్కవుట్స్ చేసేస్తుంటారు, ఉదయమే లేచి బ్యాడ్మింటన్ లాంటివి ఆడుతుంటారు. అయితే చలికాలంలో కండలు పెంచాలనుకునే వారు జిమ్ లకు వెళ్తే.. ఎండాకాలంలో బరువు తగ్గాలనుకునే వారు జిమ్‌లకు వెళ్తారని అనుకుంటారు. ఏది ఏమైనా మీరు సమ్మర్ లో వ్యాయామాలు చేయాలనుకుంటే మాత్రం తప్పకుండా కొన్ని జాగ్రత్తలు పాటించాలి. ముఖ్యంగా ఔట్ డోర్ వర్కవుట్స్ చేసే వారు తప్పనిసరిగా కొన్ని నియమాలు పాటించాలి. అప్పుడే అన్ని రకాలుగా వ్యాయామం సాఫీగా సాగిపోతుంది. వేసవికాలంలో వ్యాయామం చేయాలనుకుంటే ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి, ఎలాంటి నియమాలు పాటిస్తే సమ్మర్‌లో వర్కవుట్స్ సాఫీగా ఉంటాయో ఇప్పుడు తెలుసుకుందాం. సరైన దుస్తులు ఎంచుకోవాలి: సరైన దుస్తులు ఎంచుకోవాలి: ఎండాకాలంలో చెమట ఎక్కువగా వస్తుంది. అందుకే వీలైనంత సౌకర్యంగా ఉండే దుస్తులు ధరించాలి. కాటన్ దుస్తులు అయితే చెమటను పీల్చుకుంటాయి. చాలా మంది కాటన్ దుస్తులు వేసుకోవాలని చెబుతుంటారు. అయితే కాటన్ దుస్తులు చెమటను పీల్చుకుని బరువుగా మారతాయి. అందుకే వదులుగా ఉండే దుస్తులు ధరించి ఎప్పటికప్పుడు చెమటను తుడుచుకోవాలి. శరీరంలో 50-70 శాతం నీరు ఉంటుంది. వేసవిలో శరీరం సరిగ్గా పని చేయడానికి నీరు చాలా అవసరం. శరీరం నుండి వ్యర్థాలు చెమట, మూత్రం రూపంలో బయటకు వెళ్లిపోతుంది. అలా శరీరంలో నీరు తగ్గుతుంది. దానిని భర్తీ చేయకపోతే డీహైడ్రేషన్ కు గురవుతాం. అలా కావొద్దంటే రోజూ తగినంత నీరు తాగాలి. చేసే పనిని బట్టి నీరు తాగుతుండాలి. వ్యాయామం చేసేటప్పుడు కూడా మధ్య మధ్యలో నీరు తాగుతుండాలి. వికారం, వాంతులు, మూత్రపిండ వైఫల్యం వంటి డీహైడ్రేషన్ యొక్క కొన్ని తీవ్రమైన ప్రభావాలను నివారించడానికి ఇది సాయం చేస్తుంది. పగలు నిద్రపోతున్నారా? పగటి పూట ఖచ్చితంగా ఎందుకు నిద్రపోకూడదు? పగటి నిద్రతో శరీరానికి భయకరమైన నష్టం...పగలు నిద్రపోతున్నారా? పగటి పూట ఖచ్చితంగా ఎందుకు నిద్రపోకూడదు? పగటి నిద్రతో శరీరానికి భయకరమైన నష్టం... శరీరం చెప్పేది వినాలి: శరీరం చెప్పేది వినాలి:



ఎండాకాలం చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎండ వేడిమిని తట్టుకోవడం కొంత మందికి చాలా కష్టంగా ఉంటుంది. మీరు వ్యాయామం చేస్తున్నప్పుడైనా శరీరం చూపించే కొన్ని సూచనలను చాలా జాగ్రత్తగా గమనించాలి. విపరీతమైన దాహం, వికారం, తిమ్మిర్లు, నోరు పొడిబారడం లాంటి సంకేతాలు కనిపిస్తే వెంటనే వర్కవుట్స్ ఆపేసి చల్లని ప్రదేశంలో కాసేపు సేదతీరాలి. నిమ్మరసం, గ్లూకోజ్ వాటర్ లాంటివి తాగిన తర్వాత తిరిగి తేలికపాటి వర్కవుట్స్ చేయవచ్చు.

# చర్మం కాంతివంతం చేసే శెనగపిండి ఫేస్ ప్యాక్



శెనగపిండి ఫేస్ ప్యాక్ ఇది మచ్చలు, మొటిమలు, ఎండ వల్ల నల్లగా మారిన చర్మాన్ని మరియు అనేక చర్మ సమస్యలతో పోరాడుతుంది

శెనగపిండి ఫేస్ ప్యాక్ గురించి చెప్పాలంటే చర్మ సమస్యలను తగ్గించే అద్భుతమైన ఔషధం అని చెప్పవచ్చు శనగపిండిలో సహజంగా మొటిమలను తొలగించే కొన్ని లక్షణాలు ఉన్నాయి మరియు శతాబ్దాలుగా చర్మ సౌందర్యానికి భారతదేశంలో దీనిని మనం ఉపయోగిస్తున్నాము.

శనగపిండిలో ఉండే జింక్ ముఖంపై వచ్చే మొటిమలు కారణమయ్యే ఇన్ఫెక్షన్లతో పోరాడుతుంది మరియు అదనపు జిడ్డు (సెబమ్) ఉత్పత్తిని నియంత్రించడంలో సహాయపడుతుంది ఎర్రబడిన చర్మాన్ని తగ్గించి మీ చర్మంనీ అందంగా కాంతివంతంగా చేస్తుంది శెనగపిండి ఫేస్ ప్యాక్

## శెనగపిండి ఫేస్ ప్యాక్ ప్రయోజనాలు

శనగపిండిలో ఆల్కలైజింగ్ లక్షణాలను కలిగి ఉంటుంది మరియు చర్మ సమతుల్యతను కాపాడుతుంది.
చర్మం లోపల ఉండే దుమ్ము మరియు విష పదార్థాలను తొలగిస్తుంది.
ముఖం నుండి అదనపు జిడ్డు తొలగిస్తుంది.
చర్మంపై తేమను సక్రమంగా ఉంచుతుంది.
చర్మాన్ని మృదువుగా చేస్తుంది.
ఇది చర్మ నలుపు ని తగ్గిస్తుంది.
చర్మానికి ప్రకాశవంతమైన అందాన్ని ఇస్తుంది.
ఇది అవాంఛిత జుట్టును తొలగించడంలో సహాయపడుతుంది.

శెనగపిండి ఫేస్ ప్యాక్
కలబంద మరియు శెనగపిండి ఫేస్ ప్యాక్

## కావాల్సినవి


1 టీస్పూన్ శెనగపిండి
1 టీస్పూన్ కలబంద గుజ్జు

## మీరు ఏమి చేయాలి

ముందుగా 1 స్పూన్ శెనగపిండి మరియు కలబంద గుజ్జును తీసుకుని వాటిని మెత్తని పేస్ట్ వచ్చేవరకూ రెండింటినీ బాగా కలపండి. వచ్చిన మిశ్రమాన్ని మీ మొహానికి ఫేస్ ప్యాక్ లాగా రాసుకుని 10-15 నిమిషాలు అలాగే ఉంచండి. చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి.

మీరు దీన్ని ఎంత తరచుగా చేయాలి
వారానికి రెండుసార్లు లేదా మూడుసార్లు చేయండి

# పింక్ శారీలో డోస్ పెంచిన శ్రీయ ..



సౌతిండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీని తన అందం, అభినయంతో ఒక ఊపారు శ్రీయా శరణ్. సౌత్‌లోని అందరు అగ్రనటులు సహా అప్‌కమింగ్ హీరోల సరసన నటించి అలరించారు. మోడలింగ్‌తో కెరీర్ ప్రారంభించిన శ్రీయ .. ఆపై సినీ రంగంలోకి అడుగుపెట్టారు. ఇష్టం సినిమాతో వెండితెరపై అడుగుపెట్టిన శ్రీయ .. అదే మూవీతో తెలుగు వారిని కూడా పలకరించారు. ఆ చిత్రం బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచినా ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి.

అయితే తన క్యూట్ లుక్స్, యాక్టింగ్ స్కిల్స్‌తో వరుస అవకాశాలను దక్కించుకుని తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా దూసుకెళ్లారు శ్రీయ. నాగార్జున, బాలకృష్ణ, చిరంజీవి, వెంకటేష్, పవన్ కళ్యాణ్, మహేశ్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, ప్రభాస్, రజనీకాంత్, విక్రమ్ వంటి అగ్ర నటులందరితో నటించారు శ్రీయ. హీరోయిన్‌గా టాప్ రేంజ్‌లో ఉన్నప్పుడే .. ఐటెం సాంగ్స్ చేసి కొత్త ట్రెండ్ సెట్ చేశారు శ్రీయా శరణ్. ఆమె వేసిన బాటలో పలువురు హీరోయిన్లు స్పెషల్ సాంగ్స్ చేసి కళ్లు చెదిరే పారితోషికాలను అందుకుంటున్నారు.

20 ఏళ్లకు పైగా కెరీర్‌లో తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఎన్నో హిట్ చిత్రాల్లో నటించారు శ్రీయ. ది అదర్ ఎండ్ ఆఫ్ ద లైన్, కుకింగ్ విత్ స్టెల్లా, మిడ్ నైట్ చిల్డ్రన్ వంటి ఇంగ్లీష్ సినిమాల్లోనూ కనిపించారు. 2018 మార్చి 12న రష్యాకు చెందిన ఆండ్రే కొశ్చీవ్‌తో ప్రేమలో పడి షాకిచ్చిన శ్రీయ.. పెద్దల అంగీకారంతో ఆయనను పెళ్లాడారు. ఈ దంపతులకు ఒక పాప. 40 ప్లస్‌లోనూ చెక్కుచెదరని అందంతో కుర్రాళ్లకు సెగలు రేపుతున్నారు.

శ్రీయ ఈ వయసులోనూ ఇంత అందంగా ఉండటానికి రీజన్స్ ఏంటీ? ఆవిడ ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు? అనే దానిపై సోషల్ మీడియాలో రకరకాల కథనాలు వినిపిస్తున్నాయి. యోగా, వర్కవుట్స్‌తో పాటు తన ఆహారంలో పండ్లు, కూరగాయాలు ఖచ్చితంగా ఉండేలా చూసుకుంటారు శ్రీయ. తన చర్మం సహజంగా మెరుస్తూ ఉండేలా ఆరెంజ్ జ్యూస్ , చేప తీసుకుంటారట .

పెళ్లి తర్వాత సినిమాలకు గ్యాప్ ఇచ్చిన శ్రీయా శరణ్.. భర్త, కుమార్తెతో వైవాహిక జీవితాన్ని బాగా ఎంజాయ్ చేస్తున్నారు . సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే ఆమె ఎప్పటికప్పుడు తన ఫోటోలు, వీడియోలను పంచుకుంటూ ఉంటారు. తాజాగా పింక్ కలర్ డ్రెస్‌లో ఉన్న పిక్స్‌ను శ్రీయ తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. పలుచటి చీరలో లోపలి అందాలన్నీ కనిపించేలా ఉన్న ఫోటోలు కుర్రాళ్లకు సెగలు రేపుతున్నాయి. మరి ఇంకేందుకు ఆలస్యం ఈ ఫోటోలు మీరూ చూసేయండి.




# మెగాస్టార్ అంటే పిచ్చి ప్రేమ .. చిరు తాగిన టీ కప్‌ని షోకేస్‌లో పెట్టి, ఈ కమెడియన్ రూటే సెపరేట్!





దివంగత నేరేళ్ల వేణుమాధవ్ స్ఫూర్తితో ఎంతోమంది మిమిక్రీ కళాకారులు తెలుగునాట సత్తా చాటారు. వారిలో శివారెడ్డి ఒకరు. ఈ తరంలో మిమిక్రీ అనగానే వెంటనే గుర్తొచ్చే పేరు శివారెడ్డి. ఎన్నో సినిమాల్లో, వేదికలపై ఎందరో ప్రముఖుల గొంతును మిమిక్రీ చేసి నవ్వులు పూయించి మిమిక్రీనే ఇంటిపేరుగా మార్చుకున్నారు. దాదాపు మూడున్నర దశాబ్దాలుగా పాటలతో, కామెడీతో , మిమిక్రీతో , డ్యాన్సులతో ప్రేక్షకులను అలరిస్తున్నారు శివారెడ్డి. కొన్ని సినిమాల్లోనూ నటించి నటుడిగానూ సత్తా చాటారు.

తెలంగాణలోని రామగుండం పట్టణానికి చెందిన శివారెడ్డి దాదాపు 100 సినిమాలలో నటించడంతో పాటు దాదాపు 6 వేల స్టేజ్ షోలు ఇచ్చారు. తెలుగు రాష్ట్రాలతో పాటు భారతదేశంలోని పలు నగరాలు, విదేశాల్లోనూ శివారెడ్డి ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు. పలు టీవీ ఛానెల్స్‌లో యాంకర్‌గానూ పనిచేసిన శివారెడ్డి తర్వాత ఎందుకో వెనుకబడ్డారు. మీడియాకు దూరంగా ప్రశాంతంగా జీవిస్తున్నారు. అయితే ఇటీవలి కాలంలో వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ తన వ్యక్తిగత, సినిమా, మిమిక్రీకి సంబంధించిన ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు.

మెగాస్టార్ చిరంజీవి అంటే తనకు ఎంతో ఇష్టమని, ఆయనను ఇన్స్పిరేషన్‌గా తీసుకునే తాను మిమిక్రీ, సినిమాలలోకి ఎంట్రీ ఇచ్చినట్లు ఎన్నో వేదికలపై చెప్పారు శివారెడ్డి. ఈ నేపథ్యంలో ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మరోసారి చిరంజీవిపై తన అభిమానాన్ని చాటుకున్నారు. మెగాస్టార్‌ను శివారెడ్డి ఎంత ప్రాణంగా ప్రేమిస్తారో ఈ వీడియో చూస్తే తెలుస్తోంది. సదరు ఛానెల్ ప్రతినిధికి తన ఇంట్లో తాను గెలుచుకున్న అవార్డులు, ట్రోఫీలను చూపించారు శివాజీ. ఈ క్రమంలో షోకేస్‌లో కనిపించిన కప్పు అందులో పెట్టిన స్టార్ వెరైటీగా అనిపించి సదరు మీడియా ప్రతినిధి ఇదేంటని అడుగుతాడు.

ఇది మెగాస్టార్ చిరంజీవి తాగిన టీ కప్పు అని.. ఆయన సగం టీ తాగిన తర్వాత ఆ కప్పు అడిగి నేను తాగానని, తర్వాత కప్పుని అడిగి ఇంటికి తెచ్చుకుని షోకేస్‌లో పెట్టుకున్నానని శివారెడ్డి తెలిపారు. దాదాపు 20 ఏళ్ల నుంచి ఈ కప్పును భద్రంగా కాపాడుకుంటూ వస్తున్నానని చెప్పగా.. లక్షలు ఇచ్చినా ఎవరికీ ఈ కప్పును ఇవ్వనని తేల్చిచెప్పారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. చిరంజీవిపై శివారెడ్డి ప్రేమను చూసి మెగా ఫ్యాన్స్ ముచ్చటపడుతున్నారు.

# మెగా ట్యాగ్ వాడుకోవద్దు.. అల్లు అర్జున్‌పై చిరంజీవి కామెంట్స్





తెలుగు సినిమా పరిశ్రమలో మెగా, అల్లు ఫ్యామిలీ మధ్య విభేదాలు అత్యంత చర్చనీయాంశమైన అంశంగా మారింది. అయితే సోషల్ మీడియాలో అభిమానులు ఒకరిపై మరొకరు వాగ్బాణాలు సంధించుకొంటూ పోస్టులు ద్వారా వివాదాన్ని రేకెత్తించారు. అయితే ఈ వ్యవహారంలో మెగా హీరోలు, అల్లు అర్జున్ పరోక్ష వ్యాఖ్యలు ఈ వివాదానికి మరింత ఆజ్యం పోసింది. అయితే అల్లు అర్జున్ వ్యవహారంపై చిరంజీవి సమోచితంగా స్పందించిన తీరు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. ఆ వీడియో చిరంజీవి చెప్పిన విషయాలు, అలాగే అల్లు, మెగా కుటుంబాల మధ్య విభేదాలకు కారణమైన అంశాల్లో గురించి వివర్లాలోకి వెళితే..

పుష్ప 2 మూవీ రిలీజ్‌కు ఎదురు దెబ్బ.. ఆ దేశంలో షాకిచ్చిన కల్కి వివాదంగత కొద్దికాలంగా పవన్ కల్యాణ్, అల్లు అర్జున్ మధ్య స్వల్ప విభేదాలు చోటు చేసుకొన్నాయి. కొన్ని సభల్లో పవన్ కల్యాణ్ గురించి చెప్పమంటే.. నేను చెప్పను బ్రదర్ అంటూ అల్లు అర్జున్ కామెంట్ చేయడం తెలిసిందే. అయితే అప్పటి నుంచి మెగా క్యాంపుకు స్టైలిష్ స్టార్ దూరంగా ఉంటూ వస్తున్నారు. అలా మెగా ట్యాగ్‌ను వాడుకోకుండా దూరంగా ఉంటూ వస్తున్నారు.

అయితే గత అసెంబ్లీ ఎన్నికల సమ-యంలో నంద్యాలలో పోటీ చేస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ అభ్యర్థికి అల్లు అర్జున్ మద్దతు తెలియచేయడానికి వెళ్లడంతో వారి కుటుంబాల మధ్య విభేదాలు మరింత ముదిరాయి. దాంతో మెగా హీరోలు డైరెక్టుగానే అల్లు అర్జున్ తీరుపై స్పందించారు. అవసరమైతే పరోక్షంగా తమ అసంతృప్తిని వెళ్లగక్కారు. దాంతో ఇరు కుటుంబాల మధ్య అంతరం ఏర్పడిందనే విషయం స్పష్టమైంది.

అయితే ఇటీవల ఓ సినిమా ఈవెంట్‌లో అల్లు అర్జున్ మాట్లాడుతూ.. నాకు ఫ్యాన్స్ ఎవరూ లేరు. నా ఆర్మీని చూసే నేను యాక్టర్ అయ్యాను. నాకు నా ఆర్మీ అంటే చాలా ఇష్టం.. చాలా ఇష్టం అంటూ కామెంట్ చేశాడు. నాకు నచ్చితే ఎక్కడికైనా వెళతా.. ఎవరితోనైనా కలుస్తా అనే విధంగా మాట్లాడాడు. దాంతో వారి మధ్య అభిప్రాయబేధాలు ఉన్నట్టు స్పష్టమయ్యాయి.

ఇదిలా ఉండగా, ఇటీవల మట్కా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మాట్లాడుతూ.. నేను నా పెదన్నాన్న, బాబాయ్ గురించి మాట్లాడుతుంటూనే ఉంటాను. అయితే మనం ఎక్కడ నుంచి వచ్చాం. ఎవరి సపోర్టుతో ఎదిగాం అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. అలా చేయకపోతే నీవు ఎంత సక్సెస్ సాధించినా దానికి విలువ ఉండదని వరుణ్ తేజ్ కామెంట్ చేశా-రు.

అయితే భోళా శంకర్ ప్రమోషన్స్‌లో భాగంగా చిరంజీవి మాట్లాడుతూ.. ఎవరికి వారు సొంతంగా ఎదగాలి. ఎప్పుడూ మా నాన్న, మా తాత అని

# సిటాడెల్ హనీ బన్నీ వెబ్ సిరీస్ రివ్యూ

హనీ (సమంత రుత్ ప్రభు) సినీ నటిగా చెలామణి అవుతూ ఓ ప్రాజెక్ట్ కోసం సీక్రెట్ ఏజెంట్‌గా పని చేస్తుంటుంది. ఆమెకు నాడియా అనే కూతురు కూడా ఉంటుంది. అలాగే రాహీ గంభీర్ (వరుణ్ ధావన్) స్టంట్ మాస్టర్‌గా పనిచేస్తూ బన్నీగా సీక్రెట్ ఏజెంట్‌గా పనిచేస్తుంటాడు. విశ్వ అనే కోడ్ పేరుతో పని చేసే జగన్ (కేకే మీనన్) కోసం వీరద్దరూ పనిచేస్తుంటాడు. డేవిడ్ వద్ద ఉన్న ఓ డిస్క్‌ను దొంగిలించేందుకు రెడీ అవుతారు.

సీక్రెట్ ఏజెంట్ హనీ పేరుతో సీక్రెట్ ఏజెంట్‌గా పనిచేసే సమ-యంలో ఎలాంటి సమస్యలను ఎదుర్కొన్నది? డేవిడ్ వద్ద ఉన్న సమాచారం, దాని వెనుక ఉన్న సీక్రెట్ ఏమిటి? రాహీ గంభీర్‌తో ప్రేమాయణం ఎలా సాగింది? కూతురు నాడియా సినిమా థియేటర్‌లో ఎందుకు ఉంది? సీక్రెట్ ఏజెంట్స్‌గా హనీ, బన్నీ చేపట్టిన ప్రాజెక్ట్ ఏమిటి? విశ్వ కోడ్‌తో జగన్ చేపట్టిన ప్రాజెక్ట్ ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానమే ఈ వెబ్ సిరీస్ కథ.


డేవిడ్ కళ్లు గప్పి ఆయన వద్ద ఉన్న డిస్క్‌ను సొంతం చేసుకోవాలనే ప్లాన్‌తో హనీ ఏజెంట్‌గా పంపడం అనే పాయింట్‌తో కథలోకి తీసుకెళ్లిన తీరు బాగానే ఉంది. కానీ పాయింట్ చుట్టూ రాసుకొన్న యాక్షన్ ఎపిసోడ్ ఎఫెక్టివ్‌గా కనిపించదు. హనీ చేసిన ప్రయత్నంలో జరిగిన యాక్సిడెంట్‌తో కథ ఫ్లాష్ బ్యాక్‌లోకి వెళుంది. అప్పటికే ఏజెంట్‌గా పనిచేసే బన్నీతో పరిచయం, ప్రేమ యూత్‌ను ఆకట్టుకొనేలా ఉన్నాయి. ఆ తర్వాత సినీ నటిగా అవకాశాల కోసం ప్రయత్నిస్తున్న హనీ ఎందుకు సీక్రెట్ ఏజెంట్‌గా మారిందనేది కన్విన్సింగ్‌గా ఉంది.

నటీనటుల విషయానికి వస్తే.. సీక్రెట్ ఏజెంట్‌గాను, లవర్‌గా, తల్లిగా సమంత మూడు వేరియేషన్స్ ఉన్న పాత్రలో నటించి మెప్పించారు. యాక్షన్ సీన్లలో కష్టపడిన విధానం, అలాగే వరుణ్ ధావన్‌తో కలిసి పండించిన రొమాన్స్ హైలెట్‌గా చెప్పుకోవచ్చు. వరుణ్, సమంత మధ్య లిప్ లాక్ యూత్‌కు పండుగ లాంటి విషయంగా మారింది. నాడియా పాత్ర కథలో భావోద్వేగాలను పండించేందుకు ఉపయోగపడింది. చిన్నారి అద్భుతంగా నటించింది. వరుణ్ ధావన్ ఇంతకు ముందెన్నడూ లేని విధంగా యాక్షన్, ఎమోషన్స్‌తో కూడిన క్యారెక్టర్‌లో ఒదిగిపోయాడు. మిగితా క్యారెక్టర్లు కథలో భాగమై నడిచాయి.

ఫుడ్ లేదా శృంగారంలో ఏది కావాలంటే? రోజూ అదే కావాలి అంటూ సమంత షాకింగ్ కామెంట్స్"ఫుడ్ లేదా శృంగారంలో ఏది కావాలంటే? రోజూ అదే కావాలి అంటూ సమంత షాకింగ్ కామెంట్స్"

సాంకేతిక నిపుణుల విషయానికి వస్తే.. అమన్ పంత్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. జోహన్ హెర్లీన్ సినిమాటోగ్రఫి ఈ మూవీకి స్పెషల్ ఎట్రాక్షన్. ఫైట్స్, ఛేజింగ్ సీన్లను క్యాప్చర్ చేసిన తీరు యాక్షన్ లవర్స్‌ను ఆకట్టుకొనేలా ఉంది. రూసో, రాజ్ డీకే అనుసరించిన నిర్మాణ విలువలు బాగున్నాయి. ప్రియాంక చోప్రా





సిటాడెల్ కథను ఇండియన్ నేటివిటికి మార్చిన విధానం కొత్తగా ఉందని చెప్పుకోవచ్చు.

సమంత యాక్టింగ్, చైల్డ్ సెంటిమెంట్, యాక్షన్ తదితర అంశాల ఆధారంగా రూపొందిన వెబ్ సిరీస్ సిటాడెల్ హనీ బన్నీ. సీక్రెట్ ఏజెంట్ కథాంశం చుట్టు అల్లుకొన్న లవ్, ఎమోషన్స్ కొత్తగా లేకపోయినప్పటికీ.. ఫర్వాలేదనిపిస్తాయి. నాడియా క్యారెక్టర్ ఈ సినిమాకు బలంగా ఉంటుంది. ఈ వారం ఓటీటీలో యాక్షన్ లవర్స్‌కు చక్కటి ఎంటర్‌టైనర్‌గా నిలిచే సిరీస్‌గా ఉంటుంది.

PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com